క్లుప్తంగా

హెల్మెట్‌తో ప్రాణాలకు రక్ష

టంగుటూరు: ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సీఐ హజరత్తయ్య అన్నారు. గురువారం స్థానిక టోల్‌గేట్ వద్ద హెల్మెట్ వినియోగంపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ప్రమాదాలను నివారించగలమన్నారు. ఇటీవల కాలంలో యువకులు వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలను బారిన పడుతున్నారని తెలిపారు.

జరుగుమల్లి ఎస్సైగా మహేంద్ర

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి ఎస్సైగా బి. మహేంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు జిల్లా నుంచి బదిలీపై వచ్చారు.

మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంపై అవగాహన

కొండపి: స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో కొండపి మండలం ప్రధానోపాధ్యాయులకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ ఈవో చంద్రమౌళేశ్వర్.. శనివారం జరిగే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ముందుగా కె.ఉప్పలపాడు జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్, కొండపి జీహెచ్ఎస్, అంబేడ్కర్ గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యాశాఖ అధికారులు కె. సురేఖ, రామారావు పాల్గొన్నారు.

మెగా సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నేడు శనివారం నిర్వహించ తలపెట్టిన పేరెంట్స్, టీచర్స్ సమావేశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ రాజాల కొండారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేసి పేరెంట్స్, టీచర్స్ సమావేశ నిర్వహణ పనులపై హెచ్ఎంలకు పలు సూచనలు చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ సమావేశాల్లో విద్యార్థులకు సంబంధించిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

హోంగార్డ్‌కు ప్రశంసపత్రం



ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న పామూరు హోంగార్డ్ రమణయ్య

పామూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉత్తమ సేవలు అందించిన హోంగార్డు డి.రమణయ్యను ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు. 62వ హోంగార్డు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్‌లో ప్లాటూన్ కమాండర్‌గా వ్యవహరిస్తూ డ్యూటీ పరంగా ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ప్రశంసపత్రం అందించారు. పామూరు సీఐ యం.భీమానాయక్, ఎస్సై టి.కిషోర్‌బాబు, పోలీస్ సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల వితరణ

టంగుటూరు: విద్యార్థులకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావడం హర్షణీయమని జిల్లా అంధత్వ నివారణ శాఖ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నళిని అన్నారు. ఇటీవల జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కాగా విద్యార్థులకు కళ్ళజోళ్ళు ఇచ్చే ఖర్చును సొంతంగా భరించేందుకు టంగుటూరులోని రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ వారు అందించిన కళ్ల అద్దాలను స్థానిక బీసీ గరల్స్ పాఠశాల, బాయ్స్ పాఠశాల, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పంపిణీ చేశారు. కామని విజయ్ కుమార్, డాక్టర్ ఆర్ఎల్వీ చంద్రశేఖర్, ఎంఏ రాజకుమార్, తిరుమల రాధాకృష్ణ, గోపి, సాయికృష్ణ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థిని ఎంపిక

సింగరాయకొండ: రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె. సిపోరా ఎంపికైనట్లు హెచ్ఎం డీవీఎస్ ప్రసాద్ తెలిపారు. ఒంగోలు మినీ స్టేడియంలో జరిగిన పోటీల్లో ఆమెను ఎంపిక చేసినట్లు పీడీ పిల్లి హజరత్తయ్య తెలిపారు. ఈనెల 7 నుంచి సంతనూతలపాడులో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటల్లో పాల్గొంటుందన్నారు.

పొలాల్లో నీరు బయటకు పంపాలి

టంగుటూరు: పొగాకు పంట పొలాల్లో నిల్వ ఉన్న నీరును వెంటనే బయటకి పంపించాలని టంగుటూరు వేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆలకూరపాడు, అనంతవరం, టంగుటూరు రావివారిపాలెం, టి. నాయుడుపాలెం, కారుమంచి పొందూరు, మల్లవరప్పాడు గ్రామాల్లోని పొగాకు పంట పొలాలను పరిశీలించి.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పొగాకు బోర్డు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు



మురుగమ్మి గ్రామంలో..



మురుగమ్మి ఎస్సీ పాలెం లో దుర్వాసన వెదజల్లుతున్న రోడ్లు

దుర్గంధం.. వ్యాధుల మయం

- అధ్వానంగా పారిశుద్ధ్య నిర్వహణ
- మురికి కూపాలుగా రోడ్లు
- ఇళ్లే దోమలకు ఆవాసాలు
- పట్టించుకోని అధికారులు

పీసీపల్లి:

మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఏ గ్రామంలో చూసినా మురుగు తాండవిస్తోంది. మురుగునీరు రోడ్లపై చేరడంతో నడిచేందుకు వీలు లేకుండా పోవడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉన్నత స్థాయి అధికారులు మురుగు, పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో ఎవరూ పట్టించుకోవడం లేదు. దోమలు ప్రబలి ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు మాత్రం పరిశుభ్రంగా ఉన్న రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్.. సున్నంతో స్వాగతం పలకడం ఆనవాయితీగా మారింది.

ఎక్కడ చూసినా అపరిశుభ్రమే..

మండలంలోని గుదేవారిపాలెం, అలవలపాడు, వరిమడుగు, మురుగమ్మి, వెంగళాయపల్లి తలకొండపాడు, వేపగుంపల్లి గ్రామాల్లో అపరిశుభ్రం తాండవిస్తోంది. ఏ వీధి వైపు చూసినా.. ఏ రోడ్డు ఎక్కినా దుర్వాసన వెదజల్లుతోంది. పారిశుద్ధ్యంపై పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు అధికారులు హడావుడి చేసి ఆ తర్వాత వదిలేస్తున్నారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లోకి వెళ్లి పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించిన దాఖలాలు లేవు. గ్రామాల్లో విష జ్వరాలు సోకి వైద్య శిబిరాలు పెట్టినప్పుడు మాత్రం, అలా వచ్చి తొంగి చూసి వెళ్తున్నారు.



శంకరాపురంలో పేరుకుపోయిన మురుగు



మూలవారిపల్లిలో రోడ్లపై ఇలా..

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి



కొండపి: అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ మురళి



హాజీపురం లోజరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర



పెద్దగోగులపల్లెలో విచారణ చేస్తున్న తహసీల్దార్ మంజునాథరెడ్డి

హనుమంతునిపాడు: రెవెన్యూ సమస్యలను రికార్డు ప్రకారం భూమి రికార్డు పరిశీలించి రైతుకు నష్టం జరగ కుండా సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఆహాజీపురం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడారు.కంభం కనిగిరి రహదారి డబుల్ రోడ్డు పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తారన్నారు. అలాగే సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మౌలిక వసతుల గురించి హెచ్ఎం పద్మావతిని అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ కేశవర్ధన రెడ్డి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, టీటీ కిషోర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, గాయం తిరుపతరెడ్డి, సర్పంచ్ యర్రంరెడ్డి సుబ్బులు, కార్యదర్శి శ్రీను, సుబ్బయ్య, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో ఉపయోగం

పొన్నలూరు: గ్రామాల్లోని రైతుల రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ముందుగా ఎస్సీ కాలనీలో ప్రజలకు రెవెన్యూ హక్కులు, సమస్యల పరిష్కారంపై అవగాహన కల్పించారు. అనంతరం అర్జీలు స్వీకరించారు. తహసీల్దార్ పుల్లారావు, ఆర్ఐ నరసయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 19 అర్జీలు

కొండపి: మండలంలో స్థానిక వెన్నూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 19 అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ పి. మురళి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. మండల నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, రీ సర్వే డీటీ కాశయ్య, మండల ఇన్‌చార్జి సర్వేయర్ రాజు, ఆర్ఐ శ్రీనివాసులు, గొర్రెపాటి రామయ్య చౌదరి, తహసీల్దార్ పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): భూసంబంధిత సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీల్‌కుమార్, తహసీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు. పెద్దగోగులపల్లెలో శుక్రవారం మీభూమి మీహక్కు కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీల్‌కుమార్, తహసీల్దార్ డి.మంజునాథరెడ్డి ప్రజల నుంచి 35 అర్జీలను స్వీకరించారు. వీటిలో 33 అర్జీలు ఆన్‌లైన్ కోసం కాగా 2 అర్జీలు సర్వేకోసం వచ్చాయి. రెవెన్యూ సిబ్బంది పద్మనాభం, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

నవభారత నిర్మాత అంబేడ్కర్



పామూరు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ, ప్రజాసంఘాల నాయకులు



పాలేటి పాడులో నివాళులర్పిస్తున్న నాయకులు



కనిగిరిలో నివాళులర్పిస్తున్న మున్సిపాల్ చైర్మన్ షేక్ గఫార్, వైఎస్సార్ సీపీ నాయకులు



కనిగిరిలో పూలమాలతో నివాళులర్పిస్తున్న దళిత బహుజన నాయకులు



హనుమంతునిపాడు: నివాళుర్పిస్తున్న దళిత సంఘ నాయకులు



సీఎస్‌పురం: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



టంగుటూరు: పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వివేకానంద

- ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలు

కనిగిరి: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు కనిగిరి, కొండపి నియోజకవర్గాల్లో శుక్రవారం వాడవాడలా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి.. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద విగ్రహానికి పలు సంఘాల నేతలు చదలవాడ బాలగురవయ్య, జీపీ రామారావు, యరజాల బాలనారాయణ, పాపబత్తిని నారయ్య, కలవకూరి శాంతరాజు, టీపీ ప్రతాప్ నివాళులర్పించారు. పందిటి మోహన్, కాశయ్య, కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ, మురహరి నర్సయ్య, సర్పంచ్‌లు కె.దశరథ, దార కొండయ్య, వెంకటేశ్వర్లు, భాస్కర్ జనార్దన్, గడ్డం తిరుపతయ్య, కలుకూరి వెలుగొండయ్య, ఏడు కొండలు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆదేశల మేరకు కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న విగ్రహానికి కనిగిరి మున్సిపాల్ చైర్మన్ షేక్ గఫార్ నివాళులర్పించారు. జెడ్పీటీసీ కస్తూరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాదరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, మున్సిపాల వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాల రావు, వైస్ ఎంపీపీ గాలబోయిన ధనంజయుడు, సీనియర్ కాయులు గోవర్ధనరెడ్డి, సీఎస్ పురం మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్ మురళి దేవరాజు, పులి శ్రీనివాసులరెడ్డి, వెంకటస్వామిరెడ్డి, గాండ్ల పర్తి ఆదినారాయణరెడ్డి, పార్టీ నాయకులు అడ్వకేట్ మోహన్ డాక్టర్ నాయబ్ రసూల్, ఎంపీటీసీ సభ్యులు పాపబత్తి నాగేశ్వరావు, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీను, టౌన్ ఎస్సీ సెల్ నాయకులు చింతగుంట్ల, కిషోర్, గండూరి మధు, దాసరి ఓంకార్, పలుకూరి భాస్కర్, దర్శి ఫణి కుమార్, మాజీ డైరెక్టర్ షేక్ రెహమాన్, రామోహన్, బొట్టు శ్రీను, యోహోషువ, మహిళా నాయకులు నాగమణి, సుస్మిత, షకీల పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల కేంద్రం హనుమంతునిపాడు, ముప్పళ్లపాడు, దాసరిపల్లి గ్రామాల్లో ఉన్న విగ్రహాలకు నివాళులర్పించారు. కొటికల బాదర్లు, కొటికల చిన్న బాదుర్ల, దమ్ము వెంకటేశ్వర్లు, పినిమాల బాలయ్య, సర్పంచ్ కొటికల అంకాలమ్మ పాల్గొన్నారు.

పామూరు: అంబేడ్కర్ ఆశయసాధనకు యువత కృషి చేయాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ సెంట్రింగ్ చాంద్ బాషా, కోఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, ప్రజాసంఘాల నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఇర్రి క్రిష్టారెడ్డి, షేక్ గయాజ్, శ్రీరాం శ్రీనివాసులు, దండు నారాయణ, పోలేపల్లి బాలసిద్దయ్య, షేక్ రసూల్‌ఖాన్, సిద్దవటం వెంకటేశ్వరరెడ్డి, షేక్ కాలేషా పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, వ్యవసాయ కార్మికసంఘ నాయకులు వజ్రాల సుబ్బారావు, రఘునాథ రెడ్డి నివాళులర్పించారు. అదేవిధంగా ఉపాధ్యాయ, సామాజిక సంఘాల నాయకులు పి.రామస్వామి, గుత్తికొండల రావు నివాళులర్పించారు.

సీఎస్‌పురం (పామూరు): కేజీబీవీ ఎస్ఓ షేక్ రేష్మ, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం షేక్ మహబూబ్ బాషా నివాళులర్పించారు. తోట రమేష్, బి.కోటేశ్వరరావు, డి.నాగేశ్వరరావు, యన్.నీరజ, సుజాత, వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని సూరారెడ్డిపాలెం అంబేడ్కర్ నగర్‌లో ఉన్న విగ్రహానికి పాలడుగు వివేకానంద నివాళులర్పించారు. ఆయన రాసిన రాజ్యాంగ రూపంలో అంతర్వాహిని ప్రవహిస్తూనే ఉంటుందన్నారు. పిల్లి కోటేశ్వరరావు, వరికూటి కళ్యాణ్ రామ్, బొమ్మల రవితేజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండపి: ఏళ్ల క్రితమే భారత దేశ గొప్పదనాన్ని నలుదిశలా చాటేందుకు ప్రయత్నించిన మహా మనిషి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆరికట్ల కోటి లింగయ్య అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు సైతం భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నాయన్నారు. జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, ఎనమద్ది వెంకటేశ్వర్లు (రాయుడు), పృథ్వి, సూర్య, హర్ష పాల్గొన్నారు.

సింగరాయకొండ: సామాజిక విప్లవ దార్శనికుడు, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ రావూరి ప్రభావతి, షేక్ పటేల్, సోమిశెట్టి సురేష్, దార్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ చుక్కా కిరణ్‌కుమార్, గ్రామ కన్వీనర్లు చిమట శ్రీనివాసులు, మాదాల శంకర్, షేక్ అల్లాభక్షు, షేక్ అల్లా, చొప్పర వెంకటేశ్వర్లు, గాదంశెట్టి గుప్తా, హనుమంతరావు, షేక్ అబ్దుల్లా, షేక్ జానీ బాషా, డి. రాంబాబు, పి. సునీల్‌కుమార్, అన్నం సాయి పాల్గొన్నారు.



కొండపి: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కన్వీనర్ కోటి లింగయ్య



బహుమతులు ప్రదానం చేస్తున్న హెచ్ఎం



సింగరాయకొండ: డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి

టంగుటూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ అండ్ సొసైటీ ఫౌండేషన్ జవహర్ భారతి కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవిత చరిత్ర.. అంబేడ్కర్ దేశానికి చేసినటువంటి సేవలు అనే అంశాలపై పోటీ పరీక్ష నిర్వహించారు. మొదటి బహుమతి సయ్యద్ రూహి శాతవాహన పబ్లిక్ స్కూల్ (రూ. 3116),ద్వితీయ బహుమతి వెంకట లిఖిత (రూ.2116),తృతీయ బహుమతి నాగ సువర్షిణి శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్(రూ.1116),అందించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని తులసి ప్రభ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ రవి, ఆర్ఎస్ఎఫ్ సభ్యులు రవికాంత్, సుధీర్ వెంకటేశ్వర్లు, రాఘవేంద్రరావు, హరిబాబు సునీల్, హనోక్, కిరణ్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ సృష్టికర్త అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సురేష్

సింగరాయకొండ: భారత రాజ్యాంగ సృష్టికర్త, ఆదర్శనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకల్లో మాట్లాడారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సింగరాయకొండ: మండలంలోని మలినేని లక్ష్మయ్య ఇంజినీరింగ్ కాలేజీ, శానంపూడి గ్రామంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ పి. యుగంధర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

P.S.B. B.Ed., College
(PRATTHIPATI SRIMANNARAYANA BROTHER COLLEGE OF EDUCATION)
(Recognised by NCTE, Affiliated by Andhra Kesari University, Ongole, Prakasam)
Opp. TTD Kalyana Mandapam, Wood Nagar, Chirala, Bapatla Dist - 523155
B.Ed MANAGEMENT & SPOT ADMISSIONS FOR 2024-2025
EDCET Code : PSBC
Those who are Qualified Ed-CET Examination, Please Contact on or before 13-12-2024with all Original Certificates.
Note : a) College Intate Seats : 100, b) Spot Admissions Seats : 75 c) Management Quota Seats : 25
Contact : 98660 09794, 90306 19691
Chirala 06-12-2024 Secretary & Corespondent

RAVINDRA BHARATHI COLLEGE OF EDUCATION
(Recognised by NCTE, Affiliated by Andhra Kesari University, Ongole, Prakasam)
Kothapet, Chirala, Bapatla (Dt) Ph.No. Cell: 9291666275, 9346777348
B.Ed ADMISSIONS NOTIFICATION CATEGORY- A&B
EDCET Code : RBRT
Applications are invited from eligible candidates for the academic year 2024-25 under Management and SPOT Admission seats (Category "A" "B" and leftover seats) into B.ED application forms can collect from college office. Last date of submission of applications is 13-12-2024. Selection will be made as per the APSCHE guidelines.
Chirala 06-12-2024 Principal

St. Gregory B.Ed., College
(Recognised by NCTE, Affiliated by Andhra Kesari University, Ongole, Prakasam)
Vetapalem, CHIRALA, Bapatla Dist. - 523187. Cell : 9440980204
B.Ed MANAGEMENT & SPOT ADMISSIONS FOR 2024-2025
EDCET Code : GBCP
Those who are Qualified Ed-CET Examination, Please Contact on or before 13-12-2024 with all Original Certificates.
Note : a) College Intate Seats : 50, b) Spot Admissions Seats : 38 c) Management Quota Seats : 12
Contact : 98660 09794, 8897553593
Chirala 06-12-2024 Secretary & Corespondent

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కందుకూరు డివిజన్
90102 24456
Office mail : sakshiongads@gmail.com

పొంగిన వాగులు

టంగుటూరు: గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని వాగులు పొంగిపొర్లాయి. టంగుటూరు, ఆలకూరపాడు గ్రామాల మధ్య నేల చప్టాపై వర్షపు నీరు చేరడంతో టంగుటూరు రావడానికి ఆలకూరపాడు గ్రామస్తులు ఇబ్బంది పడ్డారు. పొలాల్లోకి వర్షం నీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కందులూరు, కొణిజేడు గ్రామాల్లో మినుము పంట దెబ్బతింది.



టంగుటూరు - ఆలకూరపాడు మధ్య చప్టాపై ప్రవహిస్తున్న నీరు